**Placement Drive conducted on 21-08-2019**
**Company :Blue Ocean stoffing Solutions**

**and peram Group**

తాండూరు

ntnews.com ntvikarabad.com

## తాండూరులో 21న ఉద్యోగ మేళ

తాండూరు, నమస్తే తెలంగాణ: నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కోసం తాండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తెలంగాణ స్కిల్స్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ ఉదయం 9 గంటలకు తాండూరు పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో ఉద్యోగ మేళను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వివేక్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఎంబీఏతో పాటు ఇతర కోర్సులు చదివిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీఎస్‌కేసీ మెంబర్స్ రమేశ్ పేర్కొన్నారు. ఉద్యోగ మేళకు హాజరయ్యే విద్యార్థులు చదివిన సర్టిఫికేట్స్‌తో పాటు రెండు కలర్ పాస్ ఫోటోలు తీసుకురావాలని, పూర్తి వివరాలకు 96185 08637, 89859 06062 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# 21న తాండూరులో ఉద్యోగ మేళా

**తాండూరు:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 21న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వివేక్‌కుమార్‌దూభే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ (టీఎస్‌కేసీ) సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేళాను బ్లూ ఒసెన్ స్టాఫింగ్ సొల్యూషన్, ఫెరమ్ గ్రూప్ కంపెనీలు నిర్వహిస్తాయన్నారు. తాండూరు నియోజకవర్గంలోని ఇంటర్, డిగ్రీ, ఎంబీఏ చదివిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభ్యర్థులు బయోడేటాతో పాటు చదువుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, రెండు కలర్ ఫొటోలతో మేళాకు హాజరు కావాలని పేర్కొన్నారు. వివరాలకు 9618508637 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

16 ఆంధ్రజ్యోతి
వికారాబాద్ • ఆదివారం
18 ఆగస్టు 2019
www.andhrajyothy.com

**తాండూరు**

తాండూరు - తాండూరు రూరల్ - పెద్దేముల్ - బషీరాబాద్ - యాలాల

## 21న తాండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

తాండూరు : ఈ నెల 21న తాండూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్(టీఎస్‌కేసీ) ఆధ్వర్యంలో ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వివేకుమార్ దూబే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో బ్లూ ఓషియన్ స్టాఫింగ్ సొల్యూషన్, పెరమ్ గ్రూప్ కంపెనీ వారు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇంటర్, డిగ్రీ, ఎంబీఏ చదివిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 21న ఉదయం 9గంటలకు అభ్యర్థులు బయోడేటా, సర్టిఫికెట్స్ రెండు కలర్ ఫొటోలతో హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ 9618508637లో టీఎస్‌కేసీ ప్రతినిధి ఓ.రమేష్‌ను సంప్రదించాలని కోరారు.

ఆంధ్రజ్యోతి Sun, 18 August 2019
https://epaper.andhrajyothy.com/c/42601754

8:30 AM



**తాండూరులో 21న ఉద్యోగ మేళా**

నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తెలంగాణ స్కిల్స్ నాలెడ్జ్ సెంటర్ అద్వర్యంలో ఈ నెల 21న తాండూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఉద్యోగ మేళా ఉంటుందని ప్రిన్సిపల్ వివేక్ కుమార్ తెలిపారు. ఇంటర్, డిగ్రీ నిరుద్యోగ అభ్యర్థులు జిరాక్స్ కాపీలు, రెండు కలర్ పాటో కాపీలు తీసుకురావాలని తెలిపారు. పూర్తి వివరాలకు 8985906062లో సంప్రదించాలని సూచించారు.

powered by
భారతదేశపు #1 షార్ట్ న్యూస్ యాప్. డౌన్లోడ్ way2news #IndiaReadsWay2News